నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
సోమవారం 27 ఫిబ్రవరి 2023



ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో జి.కే షోటోకాన్ మాస్టర్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జి కే షోటో కాన్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ జి.కృష్ణయ్య, సీనియర్ మాస్టర్ రవికుమార్, శివకుమార్ ఎగ్జామినర్లుగా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ఎన్ పి వెంకటేష్, కౌన్సిలర్ రామాం జనేయులు హాజరై బెల్టులు పొందిన విద్యార్థులను అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటాలని కోరారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో 100 మంది విద్యార్థులు పాల్గొనగా వీరిలో 26 మంది యెల్లో, 20 మంది ఆరెంజ్ , 20 మందిబ్లూ , 24 మేరున్, 20 ఆరెంజ్ బెల్టులు అందుకున్నారు కార్యక 1మంలో మాస్టర్స్ నవీన్ కుమార్, సాయిరాం రాథోడ్, అఖిలేశ్వర్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

బాధితకుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోనిపెద్దవార్వాల్ గ్రామానికి చెందినఈడిగి.వెంకటయ్యగౌడ్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ లలితా చెన్నారెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షులు కృష్ణయ్య, కాశీనాథ్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సా..గుతున్న రోడ్డు విస్తరణ పనులు

- నిర్మాణాలు, కూల్చివేతల్లో అలసత్వం
- చొరవ చూపని మున్సిపల్ అధికారులు

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి బస్టాండు నుంచి మొదలు కొని బిజినేపల్లి మార్గంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వరకు మూడు కిలోమీటర్లు, చిట్యాల మార్గంలో కిలోమీటరు, పాన్‌గల్ మార్గంలో కిలోమీటరు, పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎల్ఐసి కార్యాలయం వరకు మరో కిలోమీటరు చొప్పున రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇప్పటికి కొన్ని చోట్ల ప్రారంభించిన పనులే పూర్తి కాకపోవడంతో జిల్లా కేంద్రానికి వచ్చిపోయే ప్రయాణికులతో పాటు పట్టణ ప్రజలు అవస్థలు పడుతున్నారు.

కూల్చివేత, నిర్మాణ పనుల్లో జాప్యం

పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం కొనసాగుతోంది. యేడాది కాలంగా పట్టణంలో రోడ్ల విస్తరణకు సంబంధించి మొదట్లో పలు అడ్డంకులు ఏర్పడ్డాయి. విస్తరణ పనులతో ఇండ్లు, స్థలాలు కోల్పోతున్న బాధితులు కొందరు ఇబ్బందులకు గురి చేశారు.





సమస్యలనుఅధిగమించేందుకు ఇటు అధికార యంత్రాంగం, అటు ప్రజా ప్రతినిధులు నానా తంటాలు పడుతున్నారు. అయినా పనులు చేపట్టేందుకు నిర్మాణాల కూల్చివేతలో అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. రాజీవ్ చౌరస్తా నుంచి మొదలు పెట్టిన రోడ్డు విస్తరణ పనులు అంబేద్కర్ చౌరస్తా వరకు బాక్స్ కల్వర్టులు పూర్తి చేసుకొని కొంత వరకు పనులు రెండు లైన్ల బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయి. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మొదలు కొని గాంధీచౌక్ వరకు పనులు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. కేవలం నిర్మాణాల కూల్చివేత పనులు పూర్తయ్యాయి. అలాగే ఎస్పీ కార్యాలయం నుంచి చౌడేశ్వరీదేవి ఆలయం వరకు నిర్మాణాల కూల్చివేత పనులు ఇప్పటికీ చేపట్టనేలేదు. ఇప్పటికీ కొన్ని చోట్ల డ్రైనేజీ నిర్మాణం మాత్రమే పూర్తి చేశారు.

అసంపూర్తిగా డ్రైనేజీ పనులు

ఎస్పీ కార్యాలయం నుంచి రోడ్డు విస్తరణలో భాగంగా చేపట్టాల్సిన నిర్మాణాల కూల్చివేత పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు. అలాగే ఫరీద్ మిల్లు నుంచి చౌడేశ్వరీదేవి ఆలయం వరకు రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా నిర్మాణాల కూల్చివేత పనులు అసంపూర్తిగానే వదిలేసి రెండో వైపు నుంచి డ్రైనేజీ పనులు ప్రారంభించారు. దీంతో ఇటు నిర్మాణాల కూల్చివేత పనులు, అటు డ్రైనేజీ నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలేస్తుండటంతో పట్టణ ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు కొన సా...గుతున్నాయి. యేడాది క్రితం పట్టణంలో రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులిచ్చింది. నాటి నుంచి నేటి వరకు పట్టణంలో 50 శాతం రోడ్డు విస్తరణ పనులు కూడా పూర్తవ్వలేదు. పట్టణంలో 6 కిలోమీటర్ల మేర బీటి రోడ్డు పనులు చేపట్టేందుకు రూ.49.7 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది.



పనులు త్వరగా పూర్తి చేయాలి..

పట్టణంలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి. పనులు చేపడుతున్న క్రమంలో రోడ్డుపైనే మట్టి పోస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. కూల్చివేత పనులన్నీ పూర్తయ్యాక, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడితే కొంత ఇబ్బందులు తొలగుతాయి. మురుగునీరు రోడ్లపైకి రాదు. స్కూల్ పిల్లలకూ ఇబ్బందులు కలుగవు.

- కె. బీసన్న, స్థానికుడు, పీర్లగుట్ట, వనపర్తి.

24గంటల్లో కరెంటు అందేలా చూస్తాం

- బ్రాహ్మణ సంఘం ప్రతినిధులకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ హామీ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో పిల్లల మరి రోడ్డు మార్గంలోని కాటన్ మిల్ ఆవరణంలో ఉన్న వెంకటేశ్వర ఆలయానికి 24 గంటలు కరెంటు అందేలా చూస్తానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.ఆదివారం క్యాంపు కార్యాలయంలో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులతో సమావేశమయ్యారు. బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కాటన్ మిల్ యజమాన్యం దేవాలయంకి సంబంధించిన కరెంట్ బిల్లు చెల్లించకపోవడంతో పూజలు చేయడానికి వీలు కావడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి స్పందిస్తూ వెంకటేశ్వర ఆలయానికి 24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతో పాటు ఒక బోర్, గోశాలకు షెడ్డుతో సహా దేవాలయం అభివృద్ధికి రూ. 10 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పూజారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. అడిగిన వెంటనే క్షణాల్లో తమ సమస్య తీర్చినందుకు మంత్రికి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రాఘవేందర్ శర్మ, శ్రీకాంత్ శర్మ, సహా పలువురు పూజారులు కృతజ్ఞతలు తెలిపారు.

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు

- రాష్ట్ర ఫుట్ బాల్ సంఘం ఉపాధ్యక్షులు ఎన్ పీ వెంకటేశ్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుడ్యం తో పాటు మానసికంగా ఎదగ వచ్చని రాష్ట్ర ఫుట్ బాల్ల్ సంఘం ఉపాధ్యక్షులు ఎన్ పి వెంకటేశ్ అన్నారు. జీకే కరాటే షో టొకాన్ సీనియర్ మాస్టర్ శివ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏనుగొండలో ఆదివారం విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎన్ పి వెంకటేష్ పాల్గొన్న మాట్లాడుతూ విద్యార్థులు కరాటే శిక్షణ తీసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. జీకే షోటో కాన్ కరాటే ఫౌండర్, చీఫ్ జి. కృష్ణయ్య, మాస్టర్ రవి కుమార్‌లు ఎగ్జామినర్ లు గా వ్యవహరించి విద్యార్థుల బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను పరిశీలించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది అన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరారు. జీకే మాస్టర్ షోటో కాన్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి విద్యార్థులకు కరాటే శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారనీ, వీరిలో యెల్లో బెల్ట్ 12 , ఆరంజ్ 10, బ్రౌన్ 4, మెరూన్ 3, బ్లాక్ బెల్ట్ ఇద్దరు విద్యార్థులు బెల్టులు సాధించినట్లు కరాటే మాస్టర్ శివ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామాంజనేయులు, పీ పీ రఘుపతి, సీనియర్ కరాటే మాస్టర్ శివకుమార్, బ్లాక్ బెల్ట్ మాస్టర్లు అఖిలేశ్వర్ రెడ్డి, నవీన్, పవన్, శశి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువు, క్రీడలలో నైపుణ్యం సాధించాలి :ఎమ్మెల్యే

నవ తెలంగాణ -జడ్చర్ల



విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సత్య నారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఒకిణ్వ కరాటే అకాడమీ నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు చదువుతో పాటు పాఠశాలలో కరాటే ఇతర క్రీడలలో శిక్షణ ఇచ్చేందుకు మాస్టర్ లను ఏర్పాటు చేసి శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి.శివకుమార్, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, సతీష్, నంద కిషోర్, కరాటే అకాడమీ నిర్వాహకులుతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా విశ్వేశ్వరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో ఆదివారం చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.అనంతరం కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు 45 చెక్కులకు సంబంధించిన 67,500 రూపాయలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు.ప్రభు నాయక్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కేసారం విజయకుమార్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్,కెవిఆర్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ వెంకటయ్యగౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు కావలి నరసయ్యసోషల్ మీడియా కన్వీనర్ కాకి నరేష్,యువకులు సాయి, శ్రీనివాస్,గోప్యనాయక్,వెంకటేష్, కుర్మయ్యవిద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోయిని గోపాల్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ముదిరాజ్‌లు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి కేశవులు,బంటు నర్సప్ప,బీజేపీరాములు,గిరమోని లక్ష్మీనారాయణ,గిరమోని అంజిలయ్య, డాక్టర్ భీమయ్య,రాకేంభీమయ్య, రామచంద్రయ్య, గిరమోని వెంకటయ్య, కోస్గి హనుమంతు, ఉషన్న, వివిధ గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 1నుంచి అంగన్వాడీ సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మార్చి 1,2,3 రోజులలో అంగన్వాడీల సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. ఆదివారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ సీఐటీయూ జిల్లా కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ప్రసంగిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా చట్టం వల్ల క్రమంగా అంగన్వాడి సెంటర్లను ఎత్తివేయాలని ఆలోచన, ఐసిడిఎస్ ను నిర్వీర్యపరచాలని చేస్తున్నదని, అందులో భాగంగానే కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు తగ్గించిందని వారు ఆరోపించారు.గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు పోషకాహార లోపంతో ఉన్న మహిళలకు రకరకాల సేవలు అందిస్తున్న అంగన్వాడీల వేతనాలు పెంచాలని. పిఎఫ్ ఈఎస్ఐ, గ్రాటిటి,



పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందిస్తున్న ఐసీడీఎస్ ను క్రమంగా నిర్వీర్య పరచడానికి ప్రభుత్వాలు పూనుకున్నాయని ఐసిడిఎస్ ను పటిష్టంగా అభివృద్ధి పరచాలని ,అధిక నిధులు కేటాయించాలని. అంగన్వాడీ టీచర్లకు భద్రత కల్పించాలని, మినీ అంగన్వాడీలను మేన్ అంగన్వాడీలుగా గుర్తించాలన్నారు.

కనీస వేతనాలు 26 వేలకు పెంచాలని ఆమె డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు గౌసియా బేగం మాట్లాడుతూ పేద ప్రజలకు పట్టణాల్లో గ్రామాల్లో విస్తృత సేవలు అందిస్తున్న అంగన్వాడి వ్యవస్థను పటిష్ట పరచాలని .ప్రభుత్వంలోనే కొనసాగించాలని ఆమె కోరారు. భూత్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు కవిత విజయలక్ష్మి మాట్లాడుతూ వేధింపులు ఆపాలని. పని ఒత్తిడి తగ్గించాలని. సంబంధం లేని పనులు అంగన్వాడీలకు చెప్పరాదని .అంగన్వాడీ వ్యవస్థను పటిష్ట పరిచే చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలని కోరారు. ఇందులో శమిమ్ కౌసర్ నాగమణి రాజేశ్వరి మంజుల జిల్లా కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు మార్చి ఒకటో తేదీ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నాలు ప్రదర్శన నిర్వహించాలని. మార్చి రెండున జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తలో వంటావార్పు నిద్రించే కార్యక్రమం ఉందని .మార్చి మూడున తెలంగాణ చౌరస్త నుంచి నూతన కలెక్టర్ వరకు పాదయాత్ర వినతిపత్రం ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

కరాటే పోటీలలో కస్తూర్బా గాంధీ, విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

జడ్చర్ల మున్సిపాలిటీలోని, సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో 4, వా జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్ 2023 పోటీలను ఆదివారం నిర్వహించారని కస్తూర్బా గాంధీ విద్యార్థులు గెలుపొం దినట్లు మాస్టర్ జాంగిర్ భాషా తెలిపారు. ఈ పోటీలకు, వివిధ రాష్ట్రాల నుంచి, ఆంధ్రప్రదేశ్ మహా రాష్ట్ర కర్ణాటక తమిళనాడు, చెందిన విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. పోటీలకు, మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన , కింగ్ షోటోకాల్ కరాటే ఇండియా, యనుగొండ, కస్తూర్బా గాంధీ, కి చెందిన విద్యార్థులు పాల్గొని, అద్భుతమైన ప్రతిభ చూపారు.బాలికల విభాగంలో కాటా స్, విభాగంలోకీర్తన, రాధా శ్రీలత,, శ్రావణి ,,సాయి కిరణ్యా, బంగారు పతకం సాధించారు, సమరిన్,, శ్రీనందిని ,,రూపవాణి, గాయత్రి, అమూల్య, ప్రణతి ప్రియ, వెండి పథకాలు,, సారిక,, పూజ ,,మౌలిక సింధు,హారిక, భార్గవి, వైష్ణవి,, కాంస్య పథకం



సాధించారు. అనంతరం జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే,,డాక్టర్ లక్ష్మారెడ్డి విద్యార్థులను అభి నందించారు. కార్యక్రమంలో ఏనుగొండ కస్తూర్బా ఎస్ఓ, శంకరమ్మ,,శ్వేత,విద్యార్థులను అభినందిం చారని క్లబ్బు ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రి,,తెలిపారు.

ఆగి ఉన్న వ్యక్తిని ఢీ కొట్టిన బైక్ :వ్యక్తి మృతి

నవతెలంగాణ-గండీడ్

బైకు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన గండీడ్ మండలంలోని బస్ స్టాప్ దగ్గర చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం బల్సుగొండ గ్రామానికి చెందిన జగన్నాథ్ రెడ్డి (50)గండీడ్ బస్ స్టాప్ దగ్గర బైక్ పై కూర్చుని ఉన్నాడు. మండలంలోని జక్లపల్లి గ్రామానికి చెందిన గోపాల్ మద్యం మత్తులో బైకును ఢీ కొట్టాడు.ఈ క్రమంలో కూర్చొని ఉన్న వ్యక్తి కింద పడడంతో తీవ్ర గాయాల య్యాయి, ఇరువురిని అంబులెన్స్ లో మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించారు.మార్గమధ్యలోబల్సుగొండ గ్రామానికి చెందిన జగన్నాథ్ రెడ్డి మృతి చెందారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైజయ్య తెలిపారు.

అఖిలభారత యాదవ సంఘం మండల అధ్యక్షుడిగా సాటి శ్రీనివాస్ యాదవ్



బాలానగర్ : అఖిల భారతయాదవ మహాసభ బాలానగర్ మండల అధ్యక్షుడిగా సాటి శ్రీనివాస్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్,నియోజకవర్గ అధ్యక్షులు మేకల శ్రీశైలం యాదవ్, కుర్వ శ్రీనివాస్ యాదవ్,బాలనగర్ మండల గ్రామాల యాదవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో కాంగ్రెస్ మైనార్టీ నాయకుల ప్రార్థనలు



మహబూబ్ నగర్ : వచ్చే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కర్ణాటక రాష్ట్రంలోని ప్రసిద్ధ గుల్బర్గా హజ్రత్ ఖాజా బందే నవాజ్ దర్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మహ బూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు జహీర్ అక్తర్, రాష్ట్ర కన్వీనర్ పీర్ సాదిక్, పట్టణ అధ్యక్షుడు అజ్మత్ అలీ, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అవేజ్, నాయకులు జహీర్, ఆలీం తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం దిశగా పాలమూరు ముదిరాజ్‌లు

- పాలమూరు వేదికగా దశాదిశా నిర్దేశం
- ముదిరాజు లు అందరు ఏకం కావాలి
- ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ బాబు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాధికారం దిశగా పాలమూరు ముదిరాజ్‌లు అడుగులు వేస్తున్నారని ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైత్రి యాదయ్య అన్నారు. ముదిరాజ్ సేవా సమితి పాండవుకుల సామ్రాజ్యం నిర్మాణమే లక్ష్యంగా పాండవకుల ముదిరాజ్ నిర్మాణమే లక్ష్యంగా మహబూబ్ నగర్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైత్రి యాదయ్య అధ్యక్షతన ఉమ్మడి పాలమూరు ముదిరాజ్ కార్యనిర్వాహక సమావేశం నిర్వహించారు. ఆదివారం గాయత్రి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పాండవకుల నిర్మాణ మే లక్ష్యంగా ముదిరాజులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులాన్ని కాపాడాలన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు రిజర్వేషన్ స్థానాలు విడిచిపెడితే మిగతా 12 స్థానాల్లో ముదిరాజుల సంఖ్య బలం అధికమని 50శాతం ఓటు బ్యాంకు ఉన్నదన్నారు. ముదిరాజులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మన హక్కులు మనం సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఇన్ని సంవత్సరాలు ముదిరాజులు ఐక్యత లేక రాజ్యాధికారం కోల్పోతున్నామని అంచేత ప్రతి ముదిరాజ్ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. గతంలో నాయకులుగా పనిచేసిన ముదిరాజులు వాళ్లకు పదవులు వచ్చిన తర్వాత ముదిరాజ్ కులాన్ని పక్కన పెట్టారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 25 స్థానాల వరకు గెలుచుకునే సత్తా ముదిరాజులకున్నదని ,ఏ పార్టీ నుంచి టికెట్ వచ్చిన ముదిరాజులను గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి కార్యవర్గ నిర్వహణ మీటింగ్ జరగకుండా అధికార పార్టీ నాయకులు మంత్రి అడ్డుకట్టలు వేశారని, ముదిరాజ్ నాయకులను భయభ్రాంతులకు గురి చేశారని ఆయన మండి పడ్డారు. రాబోయే మూడు నెలల్లో 50 వేల మందితో ముదిరాజు సభ నిర్వహిస్తామన్నారు. ముదిరాజ్ పాండవుకుల నిర్మాణ మే లక్ష్యంగా ముందుకు వెళతామని ముదిరాజుల అందరూ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజులు ఎక్కడ కూడా చూసిన అణచి వేయబడుతున్నారని కేసులు ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. 10 శాతం ఉన్న మిగతా సామాజిక వర్గాలు రాజ్యం ఏలుతున్నాయని, 50 శాతం వరకు ఉన్న ముదిరాజులను గెలిపించుకుంటే మన పిల్లలు మన భవిష్యత్తు బాగుపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం భాజపా నాయకులు ఎన్ పి వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ బంధువుల సంక్షేమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. రాజ్యాధికారం దిశగా ప్రతి నియోజకవర్గంలో ముదిరాజులు పోటీలో ఉండాలని ముదిరాజులు ఎక్కడ నిలబడిన అందరూ మద్దతు ఇచ్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పండుగ సాయన్న సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ, సింగోటం రామన్న , రాష్ట్ర మాజీ మంత్రి పొడపాటి చంద్రశేఖర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గోనేల శ్రీనివాస్,రఘు వర్మ , ముదిరాజ్ సంఘం మహిళా నాయకులు లక్ష్మీ దేవమ్మ , సీనియర్ జర్నలిస్ట్ మెట్టుకాడి ప్రభాకర్,వాకిట అశోక్ కుమార్,యాదయ్య , పిట్టల మురళి,చంద్రమోహన్ ,పొడపాటి నాని,సత్యమ్మ ,శివాని ,గంజి ఆంజనేయులు, గూడెం ఆశన్న ,జిల్లా కన్వీనర్ బాలగోపి ,జిల్లా అధ్యక్షులు మూసంగి వెంకటేష్ ,పటేల్ వెంకటేష్ ,కార్తే ఆంజనేయులు ,పటేల్ రాకేష్ ,లక్ష్మీ నారాయణ ,కుమార్ ముదిరాజ్ ,రాచల శ్రీధర్ పెద్ద ఎత్తున పట్టణ ముదిరాజ్ మహిళలు ,నాయకులు పాల్గొన్నారు .



ప్లీనరీ సమావేశానికి కాంగ్రెస్ నాయకుల హాజరు

నవతెలంగాణ -ఆత్మకూరు

చతిస్ ఘడ్ రాజధాని రాయపూర్ లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ 85వ ప్లీనరీ సమావేశం మూడో రోజు సమావేశాలకు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడు, ఆత్మకూరు మండల అధ్యక్షులు పరమేష్ ,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, అమరచింత అధ్యక్షులు అరుణ్ కుమార్ ,యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి విష్ణువర్ధన్ రెడ్డి ,నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షులు తులసిరాజు , సీనియర్ నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు ఆదిత్య ఎంపిక



నవతెలంగాణ- ఆత్మకూర్

ఇటీవల దేశవ్యాప్తంగా ఆరో తరగతి సైనిక్ స్కూల్ ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు శనివారం విడుదల య్యాయి. ఈ ఫలితాలలో వనపర్తి జిల్లా అమర్ చింత మండలం పట్టణానికి చెందిన తెలుగు ఆదిత్య తండ్రి తెలుగు తిరుమలేష్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో మొత్తము 300 మార్కుల గాను 201 మార్కులు సాధించి పరీక్షలో అర్హత సాధించారు. ఈ సందర్భంగా తెలుగు ఆదిత్యను విద్యార్థులు ,పలువురు అభినందించారు.

బీజేపీ ఓటమే సీపీఐ(ఎం) ప్రధాన లక్ష్యం



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ
- దేశంలో పెచ్చరిల్లుతున్న హిందూ భావజాలం
- బడా బాబులకే ప్రభుత్వం అండదండలు
- ప్రజల నడ్డి విరుస్తున్న ఆర్థిక భారాలు

నవ తెలంగాణ - వనపర్తి

దేశంలో అధికారంలో ఉన్న బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించడమే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, పార్టీ జిల్లా రాజకీయ నివేదికనుసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యం డి జబ్బార్ నివేదించారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చాక సరళీకరణ ఆర్థిక విధానాలను వేగంగా అమలుపరస్తుందన్నారు. దేశంలో ప్రధానమంత్రి మోదీ హయాంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ హిందుత్వ భావజాలాన్ని ఎజెండాగా పెట్టుకొని అధికారమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. బడాబాబులు ఐపీలు పెట్టుకుంటే 14 లక్షల కోట్లు రాయితీ ఇచ్చిందన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న ఉపాధి హామీ వంటి పథకాలకు నిధుల్లో కోత విధించి పేదలకు ఉపయోగపడే పథకాలను తొలగించాలని చూస్తుందన్నారు. ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ సబ్సిడీలు, సంక్షేమ పథకాలకు నిధుల్లో కోత విధిస్తోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వ లోపంతో ప్రజా సమస్యలపై ఉద్యమించే స్థాయిలో లేదన్నారు. బిజెపి ప్రభుత్వాని కంటే ముందు 100 లోపు ఉన్న శతకోటీశ్వరుల సంఖ్య నేడు 166 కు పెరిగిందన్నారు. ఆదా నీ అంబానీలు ఆదాయం మోడీ ఎండ లేకుండా పెరగలేదని విమర్శించారు. దేశంలో 400 మీడియా సంస్థలను బిజెపి ఆధీనంలోకి తీసుకుందని, తద్వారా తప్పుడు ప్రచారాన్ని దేశ ప్రజలకు అందిస్తోందన్నారు. హిందూ - ముస్లిం, హిందువులు - మైనార్టీల మధ్య గొడవలు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. దేశంలోని లౌకిక శక్తులను, ప్రాంతీయ పార్టీలను ఓడించేందుకు 9 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టిందన్నారు. ప్రతిపక్షం బలంగా లేని రాష్ట్రాల్లో గవర్నర్లను ఉపయోగించి ప్రభుత్వాలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలను అపహాస్యం చేసేలా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. విద్యారంగంలో రాష్ట్రాల హక్కులను హరించేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చి విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేయాలని చూస్తోందన్నారు. దేశంలో రాజకీయ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పలు రాజకీయమైన నిర్ణయాలను చేసిందని ఆయన అన్నారు. ప్రధానంగా బిజెపి



ఓటమి లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించిందన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్షంలో ఉన్న లౌకిక శక్తులను పార్టీలను కలుపుకొని బిజెపి ఓటమి కోసం పనిచేయాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా బిజెపి పాలిత ప్రాంతాల్లో కాకుండా ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా ఉంటే ఆ పార్టీలకు మద్దతునిస్తూ బిజెపిని ఓడించేందుకు పనిచేయాలని నిర్ణయించిందన్నారు. బడా బుడ్ బాబు స్వామి వర్గాలకు వ్యతిరేకంగా బిజెపి కాంగ్రెస్లను ఓడించేందుకు ఆయా రాష్ట్ర కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉండడంతో ఇటీవల జరిగిన పలు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ కు మద్దతు ఇచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర కమిటీ నిర్ణయాలు బలపరుస్తూ జిల్లాలోని పార్టీ కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. ప్రజా సంఘాలు ఆయా రంగాల్లో ఉన్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట ఆంజనేయులు, జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు, జిల్లాలోని వివిధ మండలాల కమిటీల సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మనిషి చేసే శ్రమలోనే దేవుడున్నాడు : మంత్రి



నవతెలంగాణ- వనపర్తి

మంచి చేసే శ్రమలోని దేవుడు ఉన్నాడని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్లోని మంత్రుల నివాస సముదాయంలో రేవల్లి మండలం చెన్నారం గ్రామంలోని వివిధ పార్టీల నుండి వెంకటరమణ, దానేలు, రాజు, కుర్మయ్య, మధు, రాములు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు మంత్రి కండువాలు కప్పి టిఆర్ఎస్లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కష్టం చేసే ధైర్యం, నమ్మకం ఉంటే మనిషి ఎక్కడయినా జీవించగలడన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తున్నదని, ఉపాధి మార్గాలు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ప్రపంచంలో కచ్చితంగా ఏది రాదని, కష్టపడితే ఏదైనా సాధ్యమేనని చెప్పారు. కష్టం చేసుకుని ఏదైనా సంపాదించుకోగలను అన్న నమ్మకం ఉండాలన్నారు. చదువు కన్నా జీవితాన్ని పవాలు చాలా గొప్పదని సూచించారు. చెన్నారం నుంచి బీసీ దళిత యువకులు దాదాపు 60 మంది వరకు బిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో చెన్నారం సర్పంచ్ రమేష్, మాజీ ఎంపీటీసీ రాజు, బీఆర్ఎస్ నేత సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం కొత్తకోటలో సభ్యులందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మర్చంట్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులుగా అబ్దుల్ లతీఫ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు ఇస్మాయిల్, కలయాచారీ, ప్రధాన కార్యదర్శిగా దశరదారెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస చారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అబ్దుల్ లతీఫ్ మాట్లాడుతూ మర్చంట్ యజమానులు కలిసి వ్యాపారులు కొనసాగించాలని అలాగే నన్ను అధ్యక్షుడుగా ఎన్నిక చేసిన మీ అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ధరలు, వ్యాపార సమస్యలు తదితర విషయాలపై అందరితో కలిసి చర్చించుకుని పరిష్కరించుకుందామన్నారు.

ఉమ్రు యాత్రికులకు ఘన సన్మానం



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ 15వ వార్డుకు చెందిన డ్రైవర్ ఈసా దంపతులు పవిత్ర ఉమ్రా (పవిత్ర మక్కా మదీనా) యాత్రకు వెళ్తున్న శుభ సందర్భంలో మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, ఐటిఐ కార్యదర్శి ఎండి మజీద్,రిటైర్డ్ కరెంటు ఉద్యోగి అబ్దుల్ గఫార్ క్యుఆర్ ఫంక్షన్ హాల్ యజమాని ఎండి షబ్బీర్ అహ్మద్,ఎండి హబీబ్ తదితరులు ఉన్నారు. అనంతరం ఉమ్రు యాత్రికులైన డ్రై వర్ ఈసా దంపతులకు పూల మాలతో శాలువాతో సత్కరించి అభినందించారు. పవిత్ర మక్కా..మదీనాకు సంభది ంచిన ఉమ్రా యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

రోడ్డు పైకి చేరుతున్న మురుగునీరు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీ పక్కన గల ఏడో వార్డు నందు ఉర్దూ మీడియం పాఠశాల దగ్గర మురుగునీరు రోడ్డుపైకి వస్తుడంతో వాహన దారులకు , బాటసారిలకు,ఇబ్బంది కలుగుతున్నదని కాలనీవాసులు నీళ్ల రోడ్డుపైకి రాకుండా చూడాలని కోరుతున్నారు. "మరమ్మతులు నిర్వహిస్తాం" ఉర్దూ మీడియం దగ్గర ఉన్న మురుగునీరు రోడ్డుపైకి రాకుండా పైప్ లైన్ వేసి మరమ్మతులు నిర్వహిస్తామని ఏడవ వార్డు కౌన్సిలర్ నాగేంద్రం నాగలక్ష్మి పేర్కొన్నారు.

బహుజనులను, రాజ్యం రావాలి

- కొల్లాపూర్ నియోజక వర్గ బీఎస్పి కార్యదర్శి బొల్లి కుర్మయ్య

నవతెలంగాణ- చిన్నంబావి

బహుజనులను, రాజ్యం రావాలని కొల్లాపూర్ నియోజక వర్గ బీఎస్పి కార్యదర్శి బొల్లి కుర్మయ్య అన్నారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చలోఅలంపూర్ నియోజకవర్గంకు చిన్నంబావి నుంచి నాయకులు బయలుదేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ ఉద్యమాని తెలంగాణాలో అర్పిశలు కృషి చేస్తున్న నాయకుడు ప్రవీణ్ కుమార్ లని కొనియాడారు. ఓట్లు వేసే యంత్రాలుగా ఉన్న బహుజనులను, రాజ్యం వైపు నడిపిస్తున్న వ్యక్తి ప్రవీణ్ కుమార్ . తెలంగాణాలో గడీల పాలనకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల నుండి యే వ్యక్తి ముందుకు రానప్పుడు, నేనున్నాను అంటూ ఉద్యోగాని వదిలి బహుజనులకు రాజ్యాధికారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ..... తెలంగాణను చుట్టిముట్టి... ఫిబ్రవరి 26వ తేదీన నడిగడ్డ అలంపూర్ లో అడుగుపెడుతున్న కాన్షిరాం వారసుడు,అంబేద్కర్ కలల పంట, నీలి జెండాని నిలువెత్తు నిలబెట్టాలని ఉత్సాహంతో ఉరకలేస్తున్నారని తెలిపారు.అదే విధంగా అలంపూర్ కు వందలాదిగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి బొల్లి కురుమయ్య, మండల అధ్యక్షుడు దేవని రాజు, మండల ఉపాధ్యక్షుడు బాలు,కార్యదర్శి కృష్ణ.సాయికుమార్,బాలకృష్ణ ,రమేష్ ,గోవిందు, విధాత గ్రామాల నుండి తదితరులు పాల్గొన్నారు.



పులిగుట్టపై అక్రమ తవ్వకాలు నిలిపివేయ్యాలి

- బీసీ పొలిటికల్ జెఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్
- కలెక్టర్ రావాలంటూ ధర్నా...

నవ తెలంగాణ - కొత్తకోట

పులిగుట్టపై అక్రమ తవ్వకాలు నిలిపివేయాలని బీసీ పొలిటికల్ జెఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆరోపించారు.ఆదివారం కొత్తకోట మండలం అమడబాకుల గ్రామంలోని పులిగుట్టపై మైనింగ్ తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్తులు ధర్నా చేపట్టారు.ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన రాచాల మాట్లాడుతూ మైనింగ్ తవ్వకాలకు సంబంధించిన అనుమతులు 20 ఏళ్ల క్రితం ఇచ్చారని, అప్పటికి ఇప్పటికి పరిస్థితులు వేరుగా ఉన్నాయని, ఈ 20 ఏళ్లలో ఏనుకుంట రిజర్వాయర్, ప్రభుత్వ మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాల నిర్మించారని, 33కెవి సబ్ స్టేషన్ కూడా ఈ గుట్ట కూడా సమీపంలోనే ఉందని, మైనింగ్ కోసం బ్లాస్టింగ్ చేస్తే వాటి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.ఇవన్నీ పరిగణలోకి తీసుకొని మైనింగ్ లీజును రద్దు చేయాలని గ్రామస్తులు కలెక్టర్ గారిని కలిసి 15 రోజులైనా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు.గ్రామానికి చెందిన వనపర్తి జడ్పీ వైస్ చైర్మన్ గుంటనక్కలా వ్యవహరిస్తూ తవ్వకాలకు సహకరిస్తున్నాడని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గ్రామం మొత్తం రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, మండల ప్రజాప్రతినిధులకు కనీస సోయి లేకపోవటం బాధాకరమన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పులిగుట్టను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



పులిగుడ్డపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

కలెక్టర్ రావాలంటూ ధర్నా...

కలెక్టర్ రావాలంటూ దాదాపు 5 గంటల పాటు ఎండ సైతం లెక్కచేయకుండా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆందోళన ఉద్రిక్తతమవడంతో స్థానిక తహశీల్దార్, ఎస్సై వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా పనులు నిలిపివేస్తేనే ఆందోళన విరమిస్తామని తెగేసి చెప్పడంతో, అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి తవ్వకాలకు సంబంధించిన మిషన్లు అక్కడినుంచి పంపించి వేయడంతో గ్రామస్తులు శాంతించి ధర్నా విరమించారు.ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుచ్చన్న, బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, బీజేపీ నాయకులు భరత్ భూషణ్, బాలమణెమ్మ, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆకుల రాములు యాదవ్, సురేంద్రా చారి, ప్రకాష్ శెట్టి, చంద్రశేఖర్ చారి, నగేష్, అశోక్, నాగరాజు గౌడ్ తదితర గ్రామస్తులతో పాటు గ్రామ మహిళలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్‌లోకి నోచుకొని 'గ్రామాలు'



డబల్ బెడ్ రూమ్ లో కోసం పల్లెవాసులు ఎంతో ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం మొక్కుబడిగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఎక్కడ నిర్మించిన అక్కడే శిధిలావస్థలో చేరుకున్నాయని వాస్తపు చేరుకున్నారని స్థానికులు తెలిపారు .డబల్ బెడ్‌రూమ్‌లో కోసం పల్లె గ్రామాల ప్రజలు 1000 కనులతో ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి ఆ దుకోవటంలో విఫలమయ్యిందని లబ్ధిదారులు వాపోయారు.

నవతెలంగాణ- బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండల పరిధిలోని రంగారెడ్డిగూడెం గ్రామంలో గతంలో లబ్దిదారుల కోసం నిర్మిస్తున్నారు. నేటికీ పూర్తి కాకపోవటంతో పరిసర ప్రాంతాల ప్రజలు డబల్ బెడ్ రూమ్ లో కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే గిరిజన తండావాసులు పల్లె అర్హులైన వారు డబల్ బెడ్ రూమ్ లో కోసం ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో డబల్ బెడ్ రూమ్లో నిరుపయోగం గానీ ఉన్నట్లు తెలిసింది. డబల్ బెడ్ రూమ్ లో కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వారిని పరిశీలించిన దాఖలు లేవని ఆ గ్రామ సర్పంచ్ శశికళ రెడ్డి అన్నారు .ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులను గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ కేటాయించి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు .ఏడాదికో కాంట్రాక్టర్ మారటంతో ఇక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఇప్పటికీ పూర్తిచేయని పరిస్థితిలో నెలకొన్నదని రంగారెడ్డి కూడా సర్పంచి శశికళా రెడ్డి అన్నారు. ప్రభుత్వం అదిగో ఇండ్లు ఇదిగో ఇస్తున్నాం అని చెప్పటమే తప్ప వారికి హామీ ఇచ్చే నాథుడే కరువయ్యారని ఆమె అన్నారు..

సమస్యలతో సదువులు సాగేనా ?

- గదుల కొరత
- ముందుకు సాగని సదువులు.
- 2022లో కళాశాలలో అక్కడికి బదిలీ చేశారు ?
- పట్టించుకొని పాలకులు


నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2008లో మంజూరైనది. అప్పటి నుండి 2021 వరకు స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించారు. 2016లో దాదాపు ఒక కోటి రూపాయలతో పట్టణ సమీపంలోని శ్రీరామ్‌నగర్ స్టేషన్ రోడ్డు నందు బీజేపీ కాల్వ ప్రక్కన దాదాపు ఒక రూ. కోటి నిర్మించారు. 2022లో కళాశాలలో అక్కడికి బదిలీ చేయడం జరిగింది. అయితే



ప్రస్తుతం విద్య ముందుకు సాగడం లేదని నాలుగు గ్రూపులు బిఏ.,బిఎస్సిలో నాలుగు గ్రూపు లు, బీకాం ., ఇలా అన్ని గ్రూపుల్లో కలిసి మొత్తం విద్యార్థులు 314 మంది అభ్యసిస్తున్నారని ప్రిన్సిపాల్ జి. లక్ష్మీప్రసాద్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఒక డిగ్రీ కళాశాల కలదు .ఇట్టి డిగ్రీ కళాశాలకు మండలంలోని వివిధ గ్రామాలతో పాటు చుట్టుపక్కల మండలాలైన అమరచింత,నర్వ,చిన్నచింతకుంట, గ్రామాల విద్యార్థులు కూడా విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం నిర్మించిన కళాశాలలో కళాశాలలో అన్ని గ్రూపులకు విద్యార్థులకు కలిపి దాదాపు 20 గదులు అవసరం ఉంది. అయినా కేవలం ప్రస్తుతం అన్ని గ్రూపులకు ఏడు గదులలో నిర్వహిస్తున్నారు. ప్రిన్సిపాల్ స్టాఫ్,గదులు లేవు., ప్రస్తుతం నిర్మించిన కళాశాలకు పైభాగం ఉన్న అసంపూర్తిగా గదులున్నాయి. అట్టి గదులకు పైకి వెళ్లడానికి మెట్లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇదివరకు స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు వారి పేర్కొన్నారు. కొద్దికాలం క్రితం రోడ్డు, విద్యుత్ ,నీటి సౌకర్యం కల్పించారానీ,అయితే వీటి విషయంపై కూడా కొద్దిగా శ్రద్ధ తీసుకొని పూర్తి చేయాలని కోరారు.కాంపౌండ్ వాల్ నిర్మించాలి .,డిగ్రీ కళాశాల అడవిలో ఉండటంతో సమీపంలో నుండి విషపురుగులు (పాములు) వస్తున్నాయని అలాగే టాయిలెట్ రూమ్ లో దూరుతున్నాయని తెలిపారు. అందుకు టాయిలెట్ వెళ్లడానికి భయమేస్తుందని మహిళ లెక్చరర్లు ,విద్యార్థినిలు సిబ్బంది పేర్కొన్నారు . ఈ డిగ్రీ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు విద్యార్థినిలు ఉన్నారు కావునా కాంపౌండ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోగలరని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు.


బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి.



"బస్సు పాస్ సౌకర్యం కల్పించాలి., గత కొంతకాలంగా వస్తున్నటు వంటి బస్సు దాదాపు నెల రోజుల నుంచి రావడంలేదని అలాగే బస్సు పాసు విద్యార్థులకు సౌకర్యం కల్పించాలి."

రాఘవ,
ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి


ఒక గదిలో బోధిస్తున్నారు



"అన్ని గ్రూపులకు కలిపి ఒక గదిలో బోధి స్తున్నారు. గదుల కొరత వలన కొన్ని సబ్జెక్టులను ఒకే దగ్గర కలిపి బోధిస్తున్నారు."

బిఅనిల్ బి.ఏ .,తతీయ సంవత్సరం.

కాంపౌండ్ నిర్మించాలి.



"కాంపౌండ్ నిర్మించాలి కళాశాల అడవిలో ఉన్నందున చుట్టుపక్కల నుంచి విశపురుగులు వస్తున్నాయి. కావున కాంపౌండ్ నిర్మించాలి."

బి అఫ్రిద్,బిఎస్సి ద్వితీయ సంవత్సరం.

డాక్టర్ కోసం ఎదురుచూపులు

బల్మూరు :మండలంలోని పీహెచ్‌సీలో గత వారంరోజులుగా డాక్టర్ విధులకు రాకపోవడంతో రోజు వచ్చి ఎదురుచూసి వెళ్తున్నామని శనివారం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పలువురు నవతెలంగాణతో పోయారు. అనారోగ్య బాధితులు తాము మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆరోగ్య సమస్యలతో వస్తున్నామని అయినప్పటికీ గతవారం రోజులుగా వైద్యసిబ్బంది, డాక్టర్ గాని అందుబాటులో లేకపోవడంతో వెనుదిరిగిపోతున్నామని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఓపి చూస్తున్న వైద్య సిబ్బంది మాత్రమే తాము తమకు తోచిన మందులను ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ విషయమై సంబంధిత సిబ్బంది విచారించగా.. డాక్టరు ప్రభుత్వ ఆఫీసు మీటింగ్‌లపై వెళ్లారని కంటి వెలుగు ప్రోగ్రాం అంటూ వెళ్తున్నారని సమాధానం ఇచ్చారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఇద్దరు వైద్యాధికారులను ఒకరిని స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని బాధితులు కోరారు.

అంగన్వాడీ సెంటర్లకు అందని బియ్యం ?

ఉండవల్లి : మూడు సంవత్సరాల పిల్లలు అంగన్వాడి సెంటర్లో ఆటలు పాటలతో విద్యాబోధనలు కొనసాగుతాయి. ఉండవెల్లి మండలం లోని 16 గ్రామ పంచాయతీలోని అంగన్వాడి సెంటర్లకు బియ్యం అందని పిల్లల తల్లిదండ్రులు అన్నారు. అంగన్వాడీ వర్కర్లు పిల్లలకు మధ్యాహ్న భోజనం కొనుగోలు చేసుకుని సొంతంగా పిల్లలకు ఆహారం పెట్టే పరిస్థితిలో ఏర్పడ్డాయి. జనవరి నెల బియ్యం ఫిబ్రవరిలో రావాల్సి ఉండగా నెల పూర్తి చివరి దశకు చేరిన నేటికీ బియ్యము అందకపోవడంతో పస్తులతో పిల్లలు అంగన్వాడి సెంటర్లో కొనసాగుతున్నాయి. తక్కశిల గ్రామంలోని ఉన్న అంగన్వాడీ సెంటర్లకు బియ్యం అందకపోవడంతో అక్కడ పనిచేస్తున్న వర్కర్లు ఆయాలు ఇబ్బందులతో కాలం వెలదీస్తున్నారు. పిల్లలకు నాణ్యతమైన భోజనాలు పెట్టిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ఉన్నతాధికారులు ప్రభుత్వం తీరా చూస్తే గుడ్లుంటే బియ్యం రాదు బియ్యం ఉంటే గుడ్లు రాని పరిస్థితి నేడు దాపురిస్తుంది. సెంటర్లకు సక్రమంగా సరఫరా కాకపోవడంతో పిల్లలకు భోజనాలు అందక పౌష్టికాహార లోపంతో నిత్యం అనారోగ్య పాలవుతూ కాలం వెలదీస్తున్నారు. పర్యవేక్షణ లేని అధికారులు. అంగన్వాడి సెంటర్ల పరీక్షణ చేయాల్సిన ఉన్నతాధికారులు. పూర్తిస్థాయిలో పర్యవేక్షణ లేకపోవడం వలన పిల్లలకు ఏం అందుతుందో ఏమో అందడం లేదో విచారించాల్సిన బాధ్యత కూడా విస్మరిస్తున్నారు అధికారులు. నాకేమి లే అన్నట్లు పట్టినట్లుగా వివరించడం వలన ప్రభుత్వం యొక్క లక్ష్యం నీరు కారిపోతుంది. ఇప్పటికైనా ఉన్న అధికారుల స్పందించి అంగన్వాడి సెంటర్లపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

కొల్లాపూర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పాలకుర్తి నుంచి పట్నం వరకు కొనసాగుతున్న పాదయాత్ర 28న జరిగే ముగింపు సభ జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్ అన్నారు. ఆదివారం కొల్లాపూర్ మండలం లోని మొలచింతలపల్లి గ్రామపంచాయతీ ఆఫీస్ నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతి ఎంప్లా యిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12 పాలకుర్తి నుండి ఫిబ్రవరి 28 పట్నం వరకు జరుగుతున్నటు వంటి పాదయాత్ర కార్యక్రమం ఇందిరాపార్క్ దగ్గర ఫిబ్రవరి 28 తేదీన ముగియనున్నది.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.కారోబార్ బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని,ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొల్లాపూర్ మండల కమిటీ సభ్యులు సత్యం, కార్మికులు మైబల్లి, నిరంజన్, దేవేంద్రమ్మ, బాలమ్మ, జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఎస్ ఆయకట్టు రైతులకు శుభవార్త : ఎమ్మెల్యే



అయిజ : ఇరిగేషన్ అధికారులతో ఎస్‌సీఈఈ మరియు ఆర్‌డిఎస్ ఈఈ వారితో చరవానిలో మాట్లాడి జూరాల లింక్ కేనల్ ద్వారా ఆర్‌డిఎస్ 36 డిస్ట్రిబ్యూటర్ నుండి ఆర్‌డిఎస్ ఆయకట్టుకు నీరు విడుదల కొరకు అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్.వి.యం.అబ్రహం ఎప్పటి కప్పుడు అధికారులతో సమన్వయం చేస్తూన్నారు రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చందొద్దు అలాగే తుమీళ్ల మోటార్లకు వాటర్ లెవెల్ పెరిగి రేపు ఉదయం మోటార్లో ఆన్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా పంట చేతి కొచ్చేంత వరకు నీళ్ల అందించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నానని తెలిపారు. అలాగే ఆర్‌డిఎస్ నీటి విషయంపై కొందరు ప్రతిపక్ష నాయకులు అనవసరమైన రాజకీయాలు చేస్తున్నారని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారు. మీకు చేతనైతే రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయండి. అంతే కానీ ఇలా తప్పుడు ప్రచారాలు చేయొద్దు అని ఎమ్మెల్యే ఓ ప్రకటనలో పేర్కొన్నారు..

దుమ్ము రాకతో గ్రామస్తుల ఇబ్బందులు..

వంగూరు : మండల కేంద్రం కుండా రోడ్డు పనులకు టిప్పర్లు అధిక లోడు వేసుకుని అంతరాయం లేకుండా తిరగడంతో దుమ్ము ఎక్కువ రావడంతో చిన్న పిల్లలతో పాటు పెద్దలు కూడా రోగాల బారిన పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంగూరు మండల కేంద్రంతో పాటు మాచినోని పల్లి చింతపల్లి గ్రామస్తులు దుమ్ము ఎక్కువగా వస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు లేక కాంట్రాక్టర్ మేల్కొని టిప్పర్లు నడవడంతో పాటు నీళ్ల ట్యాంకర్ పెట్టి దుమ్ము లేవకుండా నీళ్లు పోసి గ్రామాల ప్రజలను రోగాల బారిన పడకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ- అచ్చంపేట

తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అచ్చంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మోపతయ్యకు సూచించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై మాట్లాడారు... నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రచారం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జిలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లేష్, నిరంజన్, వెంకటరమణ, పాండు, సత్యన్నారాయణ, తదితరులు ఉన్నారు.

భారతజాతీయ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌లో జరుగుతున్న భారత జాతీయ కాంగ్రెస్ 85వ ప్లీనరీ మూడోరోజు సమావేశంలో టీపీసీసీ సభ్యులు, కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చింతలపల్లి జగదీశ్వర్‌రావు ఆదివారం పాల్గొన్నారు. ప్లీనరీ సమావేశాలలో భారత జాతీయ కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలను, తెలంగాణలోనూ, అలాగే ప్రతి రాష్ట్రంలోనూ గ్రామ, గ్రామానికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో జరిగిన అభివృద్ధి, ప్రత్యేక తెలంగాణ వచ్చిన విధానం, పార్టీలో ఎలాంటి విభేదాలు లేకుండా ప్రజలకు తెలియజేడం జరుగుతుందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి రావడానికి శాయశక్తులకుషి చేయిస్తామని తెలిపారు.

తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తెస్తాం

- టీడీపీ ఇన్చార్జి పగడాల శ్రీనివాస్



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం తెస్తామని కొల్లాపూర్ టీడీపీ ఇన్చార్జ్ పగడాల శ్రీనివాసులు దీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాదులోని ఎన్టీఆర్ ట్రస్టు భవనంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుకాసాని జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో జరిగే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి, దేవుని తిరుమలాపూర్, పెంట్లవెల్లి, కోడేరు మండలాలకు చెందిన మండల, గ్రామ, అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు బయలు దేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు హాజరై ప్రారంభించారని, అదేవిధంగా తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతానికి చేయాల్సిన దశా దిశాను తెలిపారని, గ్రామ, గ్రామాన టీడీపీని బలోపేతంచేసి ప్రతి కార్యకర్తను సైనికులుగా పనిచేసే విధంగా చూడాలని సూచించారని, తెలంగాణలో టీడీపీకి పూర్వవైభవం తేవాలని తెలపారని టీడీపీ ఇన్చార్జి పగడాల శ్రీనివాసులు తెలిపారు. ఆయనతోపాటు కోడేరు మండల టీడీపీ అధ్యక్షుడు ఓర్పు రామకృష్ణ, పెంట్లవెల్లి మండల టీడీపీ అధ్యక్షుడు లింగమయ్య, పెద్దకొత్తపల్లి టీడీపీ అధ్యక్షుడు మైబూస్, దేవుని తిరుమలాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సంఘమోని సత్యనారాయణ, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో క్రీడాకారుల ప్రతిభ



నవతెలంగాణ -కందనూలు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో కందనూలు క్రీడాకారులు ప్రతిభ సృష్టిస్తున్నారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు కొనియాడారు. ఈనెల 25, 26 తేదీలలో హన్మ కొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో జిల్లాకు చెందిన శృతి బాలికలవిభాగం, 100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, సీహెచ్ శైలజ 18సంవత్సరాలలోపు బాలికల విభాగం 100 మీటర్ల కాంస్య పతకంపై ఇద్దరి క్రీడాకారులు పరశురాం శిక్షణలో గెలుపొందారని పరుశురామును అభినందించారు. కళ్యాణ్ 18 సంవత్సరాల బాలుర విభాగంలో వంద మీటర్ల పరుగు పందెంలో కాంస్యపతకం, కత్రావత్‌శీను బాలుర విభాగంలో 800 మీటర్ పరుపందెంలో వెండిపతకం, కొడవత్ స్వప్న 800 మీటర్ల పరుగు పందెంలో బాలికల విభాగంలో వెండి పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. మార్చి 10, 11, 12 తేదీలలో కర్ణాటక రాష్ట్రంలోని ఉడిపిలో జరగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు, వైస్ ప్రెసిడెంట్ లావణ్యరెడ్డి, లక్ష్మి, బిక్షపతి యాదవ్ సంయుక్త కార్యదర్శి పరశురాము, అంజయ్య, కోర రాములు, కో-శాధికారి విజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

భుజంగరావుకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించండి

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక ఎస్టీయూ భవన్ నాగర్ కర్నూల్‌లో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎం సుదర్శన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎం పర్వత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానంగా శాసనమండలి ఎన్నికలలో ఎస్టీయూ అధికారిక అభ్యర్థి భుజంగరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మురళి, రాష్ట్ర అధనపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ మధుసూదన్‌రెడ్డి, సురేష్‌బాబు, వెంకటేశ్వర్లు, జమీల్, అహ్మద్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఐక్యత ఫౌండేషన్ ఆర్థిక సహాయం..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాఘయి పల్లి గ్రామానికి చెందిన కామళ్ల రాములు పక్షవాతం వ్యాధితో బాధపడుతూ చికిత్సా చేయించుకుంటున్నాడు. గ్రామ మాజీ సర్పంచ్ రామచంద్రయ్య ద్వారా విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో మెడికల్ ఖర్చులకు గాను రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ సభ్యులు ఆదివారం రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చౌదర్‌పల్లి ఎంపీటీసీ సభ్యులు మోతిలాల్ నాయక్, రాఘయిపల్లి సర్పంచ్ అచ్చులు రాములు యాదవ్, భీముడు, చాంద్‌పాషా, వార్డ్ సభ్యుడు రాజు, చెన్నకేశవులు పాల్గొన్నారు.



ఆరు బయటే చదువులు

- వరండాలోనే విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు
- నిధులున్నా ప్రారంభంకాని నిర్మాణ పనులు
- నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం





నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా అధికారుల, ఆలసత్యం, నిర్లక్ష్యం, విద్యార్థులకు శాపంగామారింది. టెండర్ ప్రక్రియ పూర్తికాకముందే ప్రభుత్వ గదులను కూల్చివేయడంతో విద్యార్థులు వరండాలోనే చదు వులు దిక్కయ్యాయి. అచ్చంపేట మండలం, రంగాపూర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాల నూతన భవన నిర్మాణం పేరుతో టెండర్ ప్రకియ పూర్తి కాకుండానే హడావిడిగా కూల్చి వేశారు. దాదాపు ఎనిమిది నెలలు గడుస్తున్నా భవన నిర్మాణం పనులు చేపట్టక పోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నా 82 మంది విద్యార్థులకు గాను దాదాపు 40మంది విద్యార్థులే హాజర వుతున్నారు. ఇరుకైనా గదులలో పాఠాలు బోధిస్తుండంతో విద్యార్థుల అవస్థలు పడలేక పాఠశాలకు గైర్హాజ రవు తున్నారు. కొంతమంది విద్యార్థులు అచ్చంపేట పట్టణంలోని ప్రైవేట్ విద్యా సంస్థలను ఆశ్రయించడంతో ఆర్థిక స్థోమతలేని విద్యార్థులు పాఠశాలకు రాకుండా విద్యకు దూరమవుతున్నారనేది అక్షరసత్యం. నూతన భవన నిర్మాణానికి రూ. 54 లక్షల నిధులు మంజూరైనప్పటికీ అధికారులు పనులు చేపట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని విద్యార్థుల, తల్లిదండ్రులు, గామస్తులు కోరుతున్నారు.

విద్యార్థుల హాజరు శాతం తగ్గింది..

ప్రస్తుతం పాఠశాలలో విద్యానభ్యసిస్తున్నా 82మంది విద్యార్థులకు గాను దాదాపు 40మంది విద్యార్థులే హాజరవుతున్నారు. దాదాపు ఎనిమిది నెలలుగడుస్తున్నా భవన నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో కొంతమంది వి ద్యార్థులకు వరండాలోనే పాఠాలు బోధిస్తున్నాం. ప్రస్తుతం హాజరుశాతం తగ్గింది. కొంతమంది విద్యార్థులు ఇంటి వద్దనే ఉంటుండగా మిగితవారు ప్రైవేట్ పాఠశాలలను ఆశ్రయిస్తున్నారు.

\- చాంద్‌పాష, ప్రధానోపాధ్యాయులు

ఎవ్వరూ ముందుకు రానందువల్లే ఆలస్యం

నూతన భవన నిర్మాణానికి రూ. 52 లక్షల నిధులు మంజూరై దాదాపు ఎనిమిది నెలలవుతుంది. భవన నిర్మాణానికి ఇప్పటికీ నాలుగు సార్లు టెం డర్లకు పిలునిచ్చాం. సరియైనా స్పందన లేనం దున నిర్మాణం పనులు మొదలు పెట్టలేదు. త్వరలోనే మరొ క్కసారి టెంటర్‌కు పిలుపునిస్తాం.

\- డిప్యూటీ ఈఈ పి. జలంధర్

పాదయాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- కందనూలు



రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పాలకుర్తి నుంచి పట్నంవరకు కొనసాగుతున్న పాదయాత్ర 28న జరిగే ముగింపు సభ జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సిఐటియు ఆఫీస్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దుచేసి ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ముగింపు పాదయాత్ర కార్యక్రమానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి కార్మికులందరూ పెద్దఎత్తున వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిలె రామయ్య, బిజినపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు వెలిగొండరాములు, మైబూస్, తిమ్మాజిపేట మండల నాయకులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ- కోడేరు

బాలల హక్కులు, మరియు శ్రామిక వికాస కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని మైలారంలో 45రోజుల కంప్యూటర్ శిక్షణ కోర్సును స్థానిక సర్పంచ్ మషన్న, శ్రామిక వికాస్‌కేంద్రం ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సి. తిరుపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మారుమూల గ్రామానికి శాస్త్రసాంకేతిక విద్యను అందించడానికి సన్ నెట్వర్క్ వారి సౌజన్యంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ శిక్షణతోపాటు సైన్స్, గణిత శాస్త్రంలో ఉన్న మెలకువలను పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటు అందించడానికి సంస్థ ముందుకొచ్చిందని దీనిని ఉపయోగించుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని, సూచించారు. తల్లిదండ్రులు వారి పిల్లలను కేవలం ప్రభుత్వ పాఠశాల కే పం పించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వేణుగోపాలరావు, ఎస్ఎంసీ చైర్మన్ రామకృష్ణ, శ్రామిక వికాస కేంద్రం మండల కో-ఆర్డినేటర్ ఆర్. విజయమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ లలిత, వరలక్ష్మి ఎస్‌వీ కే కమ్యూనిటీ ఆర్గనైజర్ చంద్రయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు ఎస్సై నరేందర్ రెడ్డిపై చర్య తీసుకోవాలి: కేవీపీఎస్



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన చేశారు. ఈ సందర్భంగా కెవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటికాశన్న మాట్లాడుతూ.. కోడేరు ఎస్సై నరేందర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహపై అసభ్యకరంగా ప్రవర్తించి అవమానించిన ఎస్సై నరేందర్‌రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలకోసం పోరాడే నాయకులు ప్రజాసమస్యలను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే సమస్యను పరిష్కరించాల్సిన ఎస్సై అవమానకరంగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. మండలంలోని నాగులపల్లి తండా పొలం విషయంలో పోలీస్‌స్టేషన్‌కి వెళ్తే సొంతపనులు ఉంటే రండి లేకపోతే ప్రజా సమస్యలు మీకెందుకు అని అవమానకరంగా మాట్లాడటం, ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రజా సమస్యలకోసం పోరాడే నాయకులుపట్ల అవమానకరంగా ప్రవర్తించడం పోలీసులకు తగదన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, కృష్ణ, చంద్రయ్య, రాములు, రవి, బాలు, చిన్నయ్య పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకనీ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి తిమ్మాజిపేట మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని ఎదిరపల్లి గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం మల్లికార్జున స్వామి పండుగల సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి మరికొన్ని నిధులు ఇవ్వాలని యాదవులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్థానిక మల్లికార్జున స్వామి దేవాలయంలో రెండు రోజులపాటు స్వామివారి ఉత్సవాలను నిర్వహించారు. మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి నీ పరామర్శించారు. అదే గ్రామంలో ఇటీవల బాలమశమ్మ అను మహిళ ఇటీవల మరణించడంతో వారి ఇంటికి వెళ్ళి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ సర్పంచుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ స్థానిక నాయకులు నా గరాజ్ గౌడ్, పాండు, శ్యామ్‌రాజ్, యాదవ సంఘం నాయకులు మల్లేష్‌యాదవ్, పాపయ్య, ఆంజనేయులు, పెద్ద రాములు, రామచందర్, ఎర్రన్న పాల్గొన్నారు.



హామీల అమలులో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం..



నవ తెలంగాణ- వెల్దండ

రాష్ట్రంలో ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కెసిఆర్ ప్రభుత్వం విఫలమైందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అన్నారు. ఆదివారం పోతేపల్లిలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన హత్‌సే హత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని అయన ప్రారంభించి, ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రజా ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కి అధికార దాహంతో కుటుంబ పాలనకు తెరలేపి రాష్ట్రసంపదను కార్పొరేట్ గుత్తేదారుకు తాకట్టు పెట్టీకాలం వెళ్లదీస్తున్నారన్నారు. ధరణి పోర్టల్‌తో భూము మయకు తెరలేపారని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల పేరుతో విద్యార్థి, యువకులను ఇలా సబండవర్గాలను పథకాల పేరిట దగాచేసి ఓట్లు దం డుకుని గద్దెనెక్కి నేడు ఆ హామీల అమలు కోసం రోడ్డెక్కి ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నా యకుల గొంతు నొక్కుతున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్, బీ జేపీ పార్టీలు గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ అనే చందంగా వ్యవహరిస్తూనే ప్రజలను దోపిడీ చేసే విధానంలో మోడీ, కేసీఆర్ ప్రభుత్వాలు ఒక్కటేననని ఆమె ఆరోపిం చారు. రాష్ట్రంలో ఇంటికో ఉద్యోగం ఊసే లేదు, డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణ ధ్యాసే లేదు, మహిళలను నాథుడేలేరని అన్నారు. పెరిగిన ధరలను అదుపు చేసే నాయకుడే లేడు అనే దుర్భర పరిస్థితులలో కేసీఆర్ పాలన ఉందని ఆమె పేర్కొన్నారు. రాబోయే కాలంలో బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలకు బుద్ధిచెప్పి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడుకునే దిశగా కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కొండల్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈదన్న గౌడ్, చంద్రయ్య రవి గౌడ్, గణపతి, బుచ్చయ్యగౌడ్, వెంకటయ్య, బాలయ్య, కృష్ణయ్య, వరుణ్, శ్రీకాంత్, మహేష్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ -బల్మూరు

మండలంలోని పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత గట్టు శేఖర్ రెడ్డి ఆదివారం మృతిచెందారు. ఈ విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి పరామర్శించారు. గట్టు శేఖర్ రెడ్డి మృతి పార్టీకి, గ్రామానికి తీరనిలోటని అన్నారు. ఆయన ఆశయాల కోసం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పనిచేయాలని అన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ- కందనూలు

మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో ఆదివారం ఒక్కినవానాల్గో నేషనల్ ఇన్విటేషన్ల కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో నాగర్‌కర్నూల్ వి ద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కటాస్ విభాగంలో విగ్నేష్, మణికంఠ, మహేష్, జస్వంత్, సుజన్, లక్ష్మీప్రసన్న, గౌతమ్ వీరుకటాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. మెడల్స్ గెలుపొందిన విద్యార్థులను మాస్టర్ స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు ఇతర ప్రముఖులు విద్యార్థులను అభినందించారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చని సీఎం కేసీఆర్

- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దిలీపాచారి



నవతెలంగాణ- తెలకపల్లి

గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దిలీప్ ఆచారి విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దూరులో "ప్రజాగోష బీజేపీ భరోసా" స్టేట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని పేదదలకు ఇస్తానన్న డబుల్‌బెడ్రూం ఇండ్లు, నూతనరేషన్ కార్డులు, దళితులకు మూడెకరాల భూమి లాంటివి చేయలేదని అన్నార. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల సాధన అభివృద్ధి సాధ్యమన్నారు. పేదలకు ఉజ్వల పథకం కింద పేదవారికి ఉచిత గ్యాస్ కనెక్షన్, గ్రామ అభివృద్ధికోసం గ్రామాల్లో సీసీరోడ్లు, ఎల్ఈడీ బల్బులు, రైతు వేదికలు, డంపింగ్‌యార్డ్, పల్లెప్రకృతి వనం లాంటి ఎన్నో పథకాలు కేంద్రప్రభుత్వం నిధులతో గ్రామపంచాయతీకి నేరుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జి డి రాజు, మండల అధ్యక్షుడు గన్నోజు నరేంద్రచారి పాల్గొన్నారు.

దైవభక్తితోనే మానసిక ప్రశాంతత

- వశిష్టాశ్రమ గీతామందితానికి భూమి పూజ
- ఘనంగా వశిష్టాశ్రమంలో యజ్ఞం

నవతెలంగాణ - ఊరుకొండ

దైవ భక్తితోనే ప్రపంచ మానవాళికి మానసిక ప్రశాంతత లభిస్తుందనీ సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు అన్నారు. ఆదివారం ఊరుకొండ మండల పరిధిలోని రేవల్లి గ్రామంలో వశిష్ట గీతామందిర నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బొబ్బిలి సునీత సాంబశివుడు భూమి పూజ నిర్వహించిన అనంతరం అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో యజ్ఞం నిర్వహించారు. యజ్ఞం రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ శాంతకుమారి రవీందర్, మండల ప్రజా ప్రతినిధులు ఆహ్వానసన్నల్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకటయ్య సాయిలు, జ్యోతి వీరభద్రయ్య, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అయూబ్ పాషా, జైపాల్ రెడ్డి జానకి రాములు, కోదండరాములు, రాజ లింగం, భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతలంగాణ-ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వివిధ వార్డులకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్లకృష్ణ మోహన్‌రెడ్డి చేతులమీదుగా వెంకటలక్ష్మికు చికిత్సనిమిత్తం లక్షా 20వేలు, జహీర్‌కు రూ. 60 వేలు, ప్రహ్లాదరావుకు రూ. 60 వేలు, ఈశ్వరమ్మకు చికిత్సనిమిత్తం రూ. 46వేలు, దౌలత్‌కు చికిత్సనిమిత్తం రూ. 44వేలు, అంజికి చికిత్సని మిత్తం రూ. 38వేలు, రిజ్వాన బేగంకు చికిత్సనిమిత్తం రూ. 36వేలు, సునితామ్మకు చికిత్స నిమిత్తం రూ.36వేలు, రఫీక్‌కు రూ. 34వేలు, భాగ్యలక్ష్మి రూ. 24వేలు, ఎండీ ఇందర్‌కు రూ.20వేలు, సులోచన రూ. 20వేలు, లక్ష్మీ రూ.18వేలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎ స్ కేశవ్, రైతు బంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, కృష్ణ, శ్రీను, అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, ఆలయ కమిటీ డైరెక్టర్ కమ్మరిరాము, వ్యవసాయమార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీను, బీఆర్ఎస్ నాయకులు భగీరథ వంశీ, కురుమన్న, మధు, నరసింహ, భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

వీధికుక్కలను అటవీ ప్రాంతాలకు తరలింపు

నవతెలంగాణ- ధరూర్

గద్వాల పట్టణంలోని 51 వీధి కుక్కలను అటవీ ప్రాంతాలకు తరలించారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులులో కుక్కల బెడద ఎక్కువగా ఉండటంతో ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలు రోడ్లవెంట వెళ్లే వారిపై, చిన్నారులపై దాడులు చేస్తుండటంతో ఈ విషయాలను వాట్సాప్, ఫోన్ కాల్స్ వచ్చిన కథనాలకు మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ స్పందించి వాటిని జంతు సంరక్షణ వాలంటీర్ల ద్వారా పట్టణంలో ఉన్న వీధికుక్కలను అటవీ ప్రాంతాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, జంతుసంరక్షణ వాలంటీరులు పాల్గొన్నారు.

అపోలో మెడికల్ హెల్త్ సెంటర్ ప్రారంభం



నవ తెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో రాయచూర్ రోడ్డుకు నూతనంగా ఏర్పాటుచేసిన అపోలో మెడికల్ హెల్త్ సెంటర్‌ను సర్పంచ్ గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో అపోలో హెల్త్‌సెంటర్ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. పట్టణంలో అపోలో మెడికల్ హెల్త్‌సెంటర్లో అన్నిరకాల మెడిసిన్స్‌కు సంబంధించిన సదుపాయాలు దొరుకుతుండడంతో గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సీమ గోపాల్, జోగు రామస్వామి, వీర బసంత్, కానుగంటి నారాయణ, రాజారెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఆర్ సెంటర్లో సమస్యలు తీర్చాలి



నవతెలంగాణ- గట్టు

మండలంలోని ఆలూరు గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి బసచేసి ఉదయాన్నే గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా గ్రామస్తులు గొంగళ్ల రంజిత్ కుమార్ దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. ర్యాలంపాడు రిజర్వాయర్ కోసం తమ భూములను, తమ గ్రామాన్ని పోగొట్టుకున్న ఇప్పటికి మాకు న్యాయం చేయలేదని పునరా వసరంగా మాకు కేటాయించి నటువంటి గ్రామంలోలో ఇప్పటిదాకా ప్రభుత్వం గుడి, చర్చి, మసీదు నిర్మాణం చేపట్టలేదని తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నామని, గుడికి కేటాయించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు గుడి నిర్మాణం చేపట్టకుండా అక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఏ శుభకార్యం చేయాలన్న గుడి లేక గ్రామదేవతలు లేక బొడ్రాయి లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం లేదని, మురుగు కాల్వ నిర్మాణం ఏర్పాటుచేసిన ఎక్కడికక్కడ పూడి కతీత తీయకుండా ఉన్నారని, దీంతో పిచ్చి మొక్కలతో కాల్వలు పూడుకపోయాయన్నారు. గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గుర్తించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత పాలకులపై అధికారులపై ఉందన్నారు. రాబోయే రోజుల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, నాయకులు వెంకటరాములు, జమ్మన్న, రఘుపతి, నరసిం హులు, విష్ణు, ప్రేమ్ రాజ్, రంగస్వామి, మీసాల కృష్ణన్న, గోపాల్, గుండన్న, ఆశన్న, నేతన్న, భూపతి నాయుడు, దొడ్డన్న, ఎల్లేష్, సుదర్శన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత: కేసునమోదు

నవ తెలంగాణ -ఊట్కూర్

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ లో ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండల చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఆదివారం మండల పరిధిలోని తిప్రస్‌పల్లిలో పోలీసుపెట్రోలింగ్ నిర్వహిస్తుండగా బాపూరు సమీపంలో తిప్రసపల్లివైపు ట్రాక్టర్ రాగా వాటిని ఆపి పరిశీలించగా వాటిలో ఇసుక ఉందని ట్రాక్టర్ డ్రైవర్‌ను ఇసుక రవాణాపై అనుమతులు ఉన్నాయా అని అడగగా ట్రాక్టర్ డ్రైవర్ పారిపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కి తరలించి, ట్రాక్టర్ డ్రైవర్ రంగప్ప కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జోడో యాత్రలో పాల్గొన్న బల్గెర్ నారాయణరెడ్డి

నవతెలంగాణ- ధరూర్

హత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో కాంగ్రెస్ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు బల్గెర్ నారాయ ణరెడ్డి పాల్గొని మాట్లాడారు.. గద్వాల నియోజకవర్గానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందడంలేదని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలోకి రావడానికి శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, గట్టు మండల అధ్యక్షుడు గౌస్‌బంగ్లా షాశ కౌసర్ బేగం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

నవతలంగాణ -ధరూర్

గద్వాల జిల్లా పట్టణ కేంద్రంలోని 36వవార్డు మోమీన్‌మల్ల వెళ్లే దారిలో విద్యుత్‌ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదభరితంగా ఉంది. ట్రాన్స్ఫార్మర్ చుట్టూ మధ్యలో పిచ్చిమొక్కలతో నిండి ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే చిన్నకాల్వ ప్రమాదవశాత్తు ఏదైనా విద్యుత్‌తీగ తెగి నీటి కాల్వలపై పడితే విద్యుత్‌ఘాతానికి గురయ్యే అవకాశం ఉన్నది. జిల్లాలో ఇప్పటికే చాలామంది విద్యుత్‌ఘాతానికి మృతిచెం దుతున్నారు. ఇప్పకిటాకైనా విద్యుత్ అధికారులు స్పందించి ముళ్లపొదలను తొలగించి విద్యుత్ స్థానికులకు ఇబ్బంది కల్గకుండా చూడాలని కాలనీవాసులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

విగ్రహాల ఏర్పాటుకు రూ. 70 వేల విరాళం

నవతలంగాణ-నర్వ

మండల పరిధిలోని రాయికోడ్‌లో సావిత్రిభాయి పూలే, జ్యోతిరావుపూలే మహానుభావుల విగ్రహాల ఏర్పాటుకు మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు, విగ్రహాల దాత దందు అయ్యప్ప తన వంతుగా రూ. 70 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఆదివారం రాయికొడ్ గ్రామ విగ్రహఏర్పాటు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా అయ్యప్పను కలిశారు. మహనీయుల ఆశ యాలను ముందుకు తీసుకెళ్లి వారి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అయ్యప్ప సూచించారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మల్లన్ కోటి శంకర్, మ్యాతరిగోపాల్, ఉప్పరి రవికుమార్, ఎం. అమ్రేష్ తదితరులు అయ్యప్పకు ధన్య వాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గడ్డం నరసింహులు, రాంపూర్ శంకర్, బొజ్జన్న, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి కష్టాలు

- నిరుపయోగంగా మినీ ట్యాంకులు • రూ.లక్షల నిధులు దుర్వినియోగం • పట్టించుకోని అధికారులు



నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్

నవతెలంగాణ-నర్వ

మండల పరిధిలోని రాయికోడులోని ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలన్న లక్ష్యం నీరుగారుతోంది. దీనికితోడు వీధుల్లో ట్యాంకుల స్థలాలను కూడా ఆక్రమించుకున్నారు. గ్రామంలో బొడ్రాయి దగ్గర వేయించినా బోరు, వాటర్ ట్యాంక్, ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన వాటర్ ట్యాంక్, ఇతర ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన వాటర్‌ట్యాంకులు, నిరుపయోగంగా మారాయి. లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నీటి ట్యాంకులు అలంకార ప్రాయంగా మారినా పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పట్టించుకోవడం లేదు. గ్రా మంలోని ఎస్సీకాలనీలో కొన్ని ఇళ్లకు, బీసీ కాలనీలోని కొన్ని కుటుంబాలకు భగీరథనీటి కలెక్షన్లు ఇవ్వకపో వడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నీటి బిందెలతో పంచాయతీ కార్యాలయానికి చేరు కొని కార్యదర్శికి వారి సమస్యను వివరించిన పట్టించుకో కపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలం సమీపిస్తుం డడంతో గ్రామాల్లో నిరు పయోగంగా ఉన్న బోరులను, చేతిపంపులను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోక పోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల అవసరాల నిమిత్తం నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను, చేతిపంపులను ఉపయోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది.



అలంకారప్రాయంగా మారిన చేతి పంపు

స్పందించని అధికారులు

నీటి సమస్య పరిష్కారానికై కాలనీవాసులం అందరం పలుమార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన చలనం లేదు.ఈ విషయంపై గతంలో కూడా సర్పంచ్‌కు, సెక్రటరీకి చాలా చెప్పిన పట్టించుకోవడం లేదు.

- ఖాసీం, కాలనీవాసి

తీర్మానం చేసిన ఫలితం లేదు..



గ్రామంలో నిరుపయోగంగా ఉన్నబోరు మోటార్లను, వాటర్ ట్యాంకులను ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రా మస్తుల ఆధ్వర్యంలో తీర్మానంచేసిన ఫలితం లేదు. గ్రామస్తులతో కలిసి తీర్మానంచేసిన వాటికే మోక్షంలేకపోతే ఇంకా దృష్టికి రాని సమస్యలు ఏమి పరిష్కరిస్తారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి పనులు చేయాలి.

- మ్యాతరి గోపాల్, కాలనీవాసి

కమ్యూనిటీ హాల్స్ నిర్మాణపనుల పరిశీలన



నవతెలంగాణ- ధరూర్

మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో ఆదివారం బీసీ, ఎస్సీ, మైనా ర్టీలకు సంబంధించిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్స్, ఫంక్షన్‌హాల్స్ కొనసా గుతు న్న నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ విధంగా గద్వాల నియోజక వర్గానికి సీఎంకేసీఆర్ సహకారంతో ప్రత్యేక నిధులతో బీసీ, ఎస్టీ, మైనార్టీవర్గాలకు సంబంధించిన వారికి వివాహశుభ కార్యాలయాలు జరుపుకోవడానికి మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్, ఫంక్షన్‌హాల్స్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతిగ్రామంలో బీసీ, ఎస్సీ, మైనార్టీ జనాభా నిధులను కేటా యించడం జరిగిందని, త్వరలోనే అన్ని సౌకర్యాలు, సదుపాయాలతో నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కాశి అన్నపూర్ణాదేవి అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కా ర్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, కౌన్సి లర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, దౌలు, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు జయరాంరెడ్డి, భగీరథ వంశీ కురుమన్న, మధు, తిరుపతి క్షేత్రం దేవస్థానం ట్రస్టు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌పీఆర్డీ ఆవిర్భావ దినోత్సవారోత్సవాలు

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



జిల్లా కేంద్రంలోని జాతీయ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యాలయ ఆవరణలో ఆదివారం ఎన్‌పిఆర్‌డి ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 21 నుండి 28వ తేదీ వరకు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కే కాశప్ప అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 27వ తేదీన మండల కేంద్రాలలో జెండా ఆవిష్కరణలు చేస్తున్నట్లు తెలిపారు. 28వ తేదీన రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2010 ఫిబ్రవరి 20 - 21 తేదీలలో ఆత్మగౌరవం హక్కుల సాధన లక్ష్యాలతో సంఘం ఏర్పడిందని 13సంవత్సరాల అయిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. అనేక ఉద్యమాలు చేసి విజయాలు సాధించామని అన్నారు. 2016 ఆర్ పి డి చట్టం యూనివర్సల్ గుర్తింపు కార్డులు ఉపాధి హామీ పథకంలో 150 రోజులు అంతోదయ రేషన్ కార్డులు పోరాడి సాధించామని అన్నారు. అంతకుముందు కోశాధికారి వెంకటప్ప జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాధమ్మ, పేట పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి బాల్‌రాజ్, మండల అధ్యక్షులు కథల్, కార్యదర్శి హనుమంతు రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు బాబు, కార్యదర్శి రవి, కృష్ణ, మండలాధ్యక్షులు కృష్ణయ్య, కార్యదర్శి శంకరమ్మ, ధన్వాడ మండల కార్యదర్శి పెంటయ్య ,దామరగిద్ద మండల కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

మహిళలపై దాడులు అరికట్టాలి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



మహిళలపై ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టలేకపోతున్నాయని పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షత వహించగా సమావేశానికి ముఖ్యవక్తగా రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ.. మార్చి 8 మహిళా అంతర్జాతీయ ఆవిర్భావ దినోత్సవం ఏర్పడి 112 సంవత్సరాలు అయిందని మహిళలు తమ హక్కులకోసం పోరాడి సాధించుకున్న రోజుగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం అన్నారు. మార్చి 8అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ దాడులు హత్యలు, హత్యాచారలు జరిగాయని బీజేపీ పాలిత రాష్ట్రాలలో రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ప్రీతి అనే అమ్మాయిని వరంగల్ జిల్లాలో ర్యాగింగ్ పేరుతో దాడి నిర్వహించి సీనియర్ డాక్టర్ ప్రీతి ఆత్మహత్య జరిగిన అధికారులు మాత్రం ఇప్పటికీ న్యాయం చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సౌజన్య, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, సహాయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కో-శాధికారి మహాదేవి, జిల్లా కమిటీ సభ్యులు చంద్రకళ, లక్ష్మీ, సునీత, రాధిక, అనిత, మాధవి, మంజుల, రాధమ్మ, అరుణ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్‌లో ఉచితమెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-నర్వ

మండలంలోని రాయికోడ్‌లో రామకృష్ణ,వివేకానంద సేవాసమితి పాలమూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటుచేసి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. డాక్టర్ రాంకిషన్ సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి మహబూబ్‌నగర్, డాక్టర్ ఏ శ్రీధర్ రెడ్డి,డాక్టర్ ఏ శంకర్ విచ్చేసి 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యు క్త వయసులోనే గుండెజబ్బులతో ఎంతోమంది హఠాన్మరణం చెందుతున్నారని విచారణ వ్యక్తం చేశారు. అందుకు ప్రధాన కారణం పొగాకు, వివిధ ఆహారపు అలవాట్లని వివరించారు. అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిపై పలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ప్రధానంగా వ్యాయామం లేకపోవడం కారణంగా చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 4కిలోమీటర్ల దూరం కచ్చితంగా నడవాలన్నారు. అదేవిధంగా చెడుఅలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. శుద్ధమైన నీటిని, ఆరో గ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా చూసుకోవచ్చు అన్నారు. అంతకంటే ముందు రామకృష్ణ, వివేకానంద సేవా సమితి సభ్యులు రాజమల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మె గా వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ సుశీల, ఎంపీపీ జయరాములు శెట్టి ప్రారం భించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకట్రామరెడ్డి, అపర్ణ, శ్వేత, శివానంద్, రామాంజనేయులు, దేవి ప్రసాద్, అవేజ్, ఆకాష్, గ్రామస్తులు శ్రీనివాసులు, మన్సూర్, డి రాములు, దుర్గరాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 12, 26వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ పర్యటించి వార్డుల్లో నెలకొన్న సమస్యల గురించి కాలనీవాసులలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డులలో ఎక్కడైనా పైపులైన్‌కోసం తవ్విన, గుంతలు ఉన్న వెంటనే పూడ్చివేయాలన్నారు. మలుపు వద్ద ప్రజలకు, వాహనదారులకు డ్రైనేజీలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని మర్మతులు చేయడం మురుగు కాల్వలు, చెత్త చెదారం ఎప్పటికి అప్పుడు ఎక్కడ లేకుండా వార్డ్ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జమాన్‌సింగ్, నర్సింహులు, రంజిత్‌కుమార్, రఘు, జమన్న, కాలనీ వాసులు, మున్సిపాలిటీ అధికారులు ఏఈ నితీష్‌రెడ్డి, లైన్‌మైన్ శ్రీనివాసులు, సానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్ రహమాన్, రంగన్న, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అధికార పార్టీ నాయకుల అరాచకాలు మానుకోవాలి..

- నెట్టెంపాడు గోవిందు

నవతెలంగాణ- ధరూర్

మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వాటిని మానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ పేదవర్గాల ప్రజలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ వారిని వివిధ రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మండలంలోని నెట్టెంపాడులో పేదవర్గాలపై అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు వారి అనుచరులను రాత్రి వేళలో ఇళ్లపైకి పంపించి, ప్రజలను బెదిరింపులకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ముందుగా గ్రామాల్లో ఎన్నికల్లో సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పరుశురాముడు, మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి తిప్పన్న, మండల నాయకులు జగదీష్, గ్రామ అధ్యక్షుడు అడవి ఆంజనేయులు, నాయకులు ధరప్ప, రామాంజనేయులు, శ్రీను, నెట్టెంపాడు లాలయ్య, గోపాల్, నర్సింహులు, పశుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బైక్‌ను నిప్పు పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

- పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



నవ తెలంగాణ -ఊట్కూర్

గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్‌ను నిప్పు పెట్టిన సం ఘటన మండలంలో చోటుచేసు కుంది. పోలీస్‌స్టేష న్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు.. మండలం లోని సర్దార్‌నగర్‌కు చెందిన అంబాదాస్ తన ఇంటి ముందరవాకిట్లో పల్సర్ బైక్ శనివారం రాత్రి నిలబెట్టారు. ఆదివారం తెల్లవారుజామున బైక్‌కు మంట లు వ్యాపించడంతో కుటుంబ సభ్యులు గుర్తించి మంటలు అదుపుచేయడానికి ప్రయత్నించగా అప్పటికే బైక్ కాలిపోయినట్లు ఈ విషయంపై ఆదివారం స్థాని క పోలీస్‌స్టేషన్‌లో అంబదాస్ ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కాల్వలో దూకి మహిళ ఆత్మహత్యయత్నం

నవతెలంగాణ -ధరూర్

పట్టణ కేంద్రంలోని గంజిపేటసమీపంలో ఉన్న జూరాల నుంచి వచ్చే ప్రధాన కాల్వలో మహి ళ దూకి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించింది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి కాలువలోకి దూకి ఆమెను కాపాడారు.. కాగా ఆమె గద్వాల పట్టణం, 36వ వార్డుకు చెందిన పల్లవి గా తెలిసిం ది. కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకోవడానికి కాల్వలో దూకిందని బీఆ ర్ఎస్ నాయకులు కమ్మరి రాము తెలిపారు.

ఇరువర్గాల ఘర్షణ పలువురికి గాయాలు

ధరూర్ : మండల కేంద్రంలో తెలుగు సత్యన్న ఇంటిపై కుర్వరాధాకృష్ణ వారి అను చరులు కుటుంబ సభ్యులు కట్టెలతో దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సత్యన్న భార్య శారదమ్మకు, తెలుగు రామకృష్ణ కు తీవ్ర గాయాలైయ్యాయి. రామకృష్ణపై కట్టెలతో దాడిచేయగా తలకు తీవ్రగాయాలైయ్యాయి. వీరితోపాటు సత్యన్న కుటుంబ సభ్యులకు స్వల్పగాయాలైయ్యాయి. ఇరువర్గానికి కూడా ఒకరి ఒకరిని ఒకర్ను కొట్టుకోవడంతో ప్రత్యర్థి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన స్థలానికి ఎస్సై రామకృష్ణారెడ్డి చేరుకొని ఇరువురువర్గాలని అదుపులో తీసు కొచ్చి గ్రామం ప్రశాంతంగా ఉండిపోయింది. సంఘటన స్థలంలో ఎలాంటి సంఘటన చోటు చేసుకోకూడదని పోలీస్ తిరుగుతూ ఉన్నారు.

మహాసభకు బయదేరిన బీఎస్పీనాయకులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్, పెదకొత్తపల్లి, జొన్నల బొగుడ, తదితర గ్రామాల నుంచి పెద్దసంఖ్యలో ఆదివారం బీఎస్పీ నాయకులు అలంపూర్‌లో జరిగే బహుజన రాజ్య అధికార సభకు బయలుదేరారు. అంతకుముందు మండల కేం ద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పుట్ట మధు, మండల బీఎస్పీ నాయకులు బయలుదేరారు.

